StudentBounty.com

# INTERNATIONAL INDIAN SCHOOL, DAMMAM
## TELUGU SUMMATIVE TEST -2 MARCH- 2014
## BMS

**CLASS-VII** **Marks:90**
**Time: 3 Hours**

I. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదాలకు అర్థములు వ్రాయుము. 1x4 =4

ఎ) పరిష్కారము బి) చతురులు సి) చౌర్యము

డి) అనివార్యము ఇ) పెడదారి ఎఫ్) శత

II. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదాలకు వ్యతిరేక పదములు వ్రాయుము. 1x4 =4

ఎ) అబద్ధము బి) ఆరోగ్యము సి) అప్రమేయము

డి) సులభము ఇ) వేగము ఎఫ్) లాభము

III. ఈ క్రింది వానిలో ఏవైన నాలుగు పదాలకు ఇతర వచనాలు వ్రాయుము. 1x4 =4

ఎ) పగిలినది బి) మేధావి సి) దుష్ఫలితము

డి) అలవాటు ఇ) పరుగెత్తిరి ఎఫ్) ప్రత్తిబేలు

IV. ఈ క్రింది వానిలో ఏవైన మూడు పదాలను సొంత వాక్యములలో ఉపయోగించుము. 1x3 =3

ఎ) కలసికట్టుగ బి) వికవిక నవ్వుట సి) మితము

డి) పెడదారి ఇ) ముదిమి ఎఫ్) కర్తవ్యము

V. ఈ క్రింది పదములు ఏ వచనములో తెలుపుము. ½x6 =3

ఎ) వచ్చిరి బి) మువ్వ సి) మోసగాళ్ళు

డి) నర్తకి ఇ) మానవులు ఎఫ్) శిష్యుడు

VI. ఈ క్రింద ఇచ్చిన పదములలోని సరియైన పదాన్ని గుర్తించి వ్రాయండి. ½x6 =3

1. మిట్టమధ్యాహ్నము మిట్టమధ్యాహ్నము మిట్టమద్యాహ్నము
2. ప్రత్తిబేళ్ళు ప్రత్తిబేల్లు ప్రత్తిబెళ్ళు
3. వృతాంతము వృత్తాంతము వ్రుత్తాంతము
4. అయుష్మంతుడు అయుష్మతుడు ఆయుష్మంతుడు
5. పరమానందయ్య పరమానందయ పరమనందయ్య
6. ఆరొగ్యము ఆరోగ్యము అరోగ్యము



www.StudentBounty.com
Homework Help & Pastpapers

StudentBounty.com

VII. ఈ క్రింది క్రియలు ఏ పురుషమునకు చెందినవో తెలుపుము. ½x8 =4

1. ఉప న్యసించితిని 2. జ్ఞాపకమైంది
3. ఎగురుచున్నవి 4. వచ్చితిని
5. ఆలోచించితిమి 6. నిజము చెప్పితివి
7. వచ్చితిరి 8. పోయిరి

VIII. ఈ క్రింది ఖాళీలను పూరింపుము. ½x8 =4

1. పిల్లి కాలికి .......................... చేసెను.దాని కాలుకు ........................ కట్టించి నాడు. దీపము ............................ గుడ్డ అంటుకొన్నది................. బేళ్లు బూడిద యైనవి.
2. చెడు అలవాట్లవలన .......................... చెడిపొవును.
3.ప్రతిపాణి .......................... యగుట సహజము.
4.పెద్దలు ఎంత చెప్పిన .......................... పెడచెవిని బెట్టుదురు.
5.నాలుగవ .......................... ప్రమేయము లేదు.

IX. ఈ క్రింది వానిని జతపరచుము. 1x6=6

ఎ) వెంకన్నకు ( ) 1. సుఖశాంతులు గలవు.
బి) కొడుకుల ప్రవర్తనకు ( ) 2. ఎక్కడైన ఉండునా
సి) మనోవ్యాధిచే ( ) 3. నలుగురు కొడుకులు
డి) మోసగాడు ( ) 4. తండ్రి కుమిలి పోయెను.
ఇ) సంఘీభావమున ( ) 5. మంచము పట్టెను.
ఎఫ్) గు బ్బిము గుడ్డు ( ) 6. శిష్యులులను మోసగించెను.

X. ఈ క్రింది వాక్యములలోని నామవాచకములను( underline nouns ) గుర్తించండి. 1x5 =5

1. గుమ్మడికాయ జారి పొదలో పడింది.
2. రాధ పాట పాడుచున్నది.
3. గురువుగారి పేరు పరమానందయ్య.
4. అతడు రామన్నను దర్శించెను.
5. వివేకానందుడు గొప్ప ఉపన్యాసకుడు.

XI. ఈ క్రింది పదములు సరిచేసి వ్రాయుము. ½x8 =4

1. డించుటగ 2. గ్యఆమురో 3. మవ్యానోధి 4.ట్లు అలవా
5. వించువిన్న 6. గుగో బ్బిండ్డు 7. ష్యలితముదు 8. నముష్య



www.StudentBounty.com
Homework Help & Pastpapers

StudentBounty.com

XII. ఈ క్రింది పదములు ఏభాషభాగములో తెల్పుము. ½x8 =4

1.గుఱ్ఱము 2. ఓహో 3. చదివిరి 4. చెడు

5. అది 6. కావున 7. పరుగెత్తుట 8. నల్లని

XIII. ఈ క్రింది వాక్యములు సరి చేసి వ్రాయుము. ½x6 =3

1. తాండవించు చుండెను సుఖశాంతులు
2. ఆరోగ్యము చెడిపోవును చెడు అలవాట్ల వలన
3. కలసి సుఖము ఉంటే కలదు
4. ఆకులు పట్టుకొనుట చేతులు కాలిన తర్వాత
5. సగము సంతోషమే బలము
6. పరుగెత్తినది పొదలోనుండి కుందేలు

XIV. ప్రతి దాని క్రింద ఇవ్వబడిన మూడింట నుండి ఏది సరియైనదో చూచి పూరింపుము. ½x6 =3

1. ఆరోగ్యమే మహాభాగ్యమని ------------------ చెప్పుదురు.

 1.పెద్దలు 2.చిన్నవారు 3.స్నేహితులు

2. --------------------- పొదలో పడెను.

 1.జామకాయ 2.మామిడికాయ 3.బూడిద గుమ్మడికాయ

3.సంఘీభావమున -------------------- కలవు.

 1.సుఖశాంతులు 2.సంతోషము 3.బలము

4. గురువు తన శిష్యులకు --------------- గరపు చుండెను.

 1.వ్యాకరణము 2.పాటలు 3.విద్య

5. చెడు అలవాట్లుకు లోను కాకుండా బాలురను ---------------- చూడవలయును.

 1.ఉపాధ్యాయులు 2.పెద్దలు 3.తల్లిదండ్రులు

6. తండ్రి కుమారులను -------------------- ప్రయత్నించెను.

 1.కొట్టడానికి 2.మెచ్చుకోవడానికి 3.మందలించడానికి

XV. ఈ క్రింది పదములను విడదీసి వ్రాయుము. ½x6 =3

1. చింతాకు 2. కవీశ్వరుడు 3. విద్యాలయము

4.మితాహారము 5. అదేమి 6. రాకుండుట



www.StudentBounty.com
Homework Help & Pastpapers

StudentBounty.com

XVI. ఈ క్రింది వాక్యములలోని కర్త, కర్మ, క్రియలను గుర్తించండి. ¼x12 =3

1. గురువు శిష్యులకు విద్యగరపుచుండెను.
2. బాలురు పాట పాడుచుండిరి.
3. ఉపాధ్యాయుడు వివేకానందుని కొట్టెను.
4. రాధ పాఠము చదివెను.

XVII. ఈ క్రింది పదములు ఏలింగములో వ్రాయుము. ½x6 =3

1. కొండ 2. రాధ 3. రాజు 4.స్త్రీ 5. రాముడు 6. చెట్టు

XVIII. ఈ క్రింది పదములకు స్త్రీలింగ పదములు వ్రాయుము. ½x4 =2

1. నటుడు 2. స్నేహితుడు 3. ఉపాధ్యాయుడు 4. పురుషుడు

XIX. ఈ క్రింద ఇచ్చిన విషయములలో ఏదైన ఒక దాని గురించి ఐదు వాక్యములు వ్రాయుము. 4x1 =4

ఎ) నాకునచ్చిన కవి బి) వార్తపత్రికలు సి) విజ్ఞానయాత్ర

XX. ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యములో సమాధానము వ్రాయుము. 1x5 =5

1. వెంకన్నకు ఎంతమంది కుమారులు?
2. ఎంత ఆహారము మానవునికి మంచిది?
3. గురువు గారి పేరు ఏమి?
4. వ్యాపారులు ఏమి వ్యాపారము చేయుచుండిరి?
5. చౌర్యము అనగా నేమి?

XXI. ఈ క్రింది ప్రశ్న లలో ఏవైన 5 ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము. 2x5 =10

1. ప్రత్తి యెట్లు కాలిపోయినది?
2. మానవుని దురలవాట్లు ఏవి?
3. లలిత కళలు ఎన్ని? అవిఏవి?
4. రామన్న ఏమి తీర్పు చెప్పెను?
5. విశేషణము అనగానేమి? ఉదాహరణలిమ్ము
6. పిల్లిని పెంచుటకు కారణమేమి?
7. మత్తు పానీయములు తీసుకొనిన ఫలితమేమి?



www.StudentBounty.com
Homework Help & Pastpapers

StudentBounty.com

XXII. ఈ క్రింది గద్యాంశమును చదివి దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానము వ్రాయుము. 1x6 = 6

ఆగష్టు 29వ తేది ప్రసిద్ధ భాషావేత్త గిడుగు రామమూర్తి జయంతి.ఆనాడు తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటారు. తెలుగు మన మాతృభాష. మాతృభాష కంటె మించిన సంపద మరొకటి లేదు.

ఎవరిభాషలు వారికి గొప్పవి.కాని ఆంగ్లేయులే మనభాషలోని మాధుర్యాన్ని గమనించి తెలుగు భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని కీర్తించారు. సి.పి.బ్రౌన్ అనే ఇంగ్లీషు దొర వేమన పద్యాలను ఆంగ్లభాషలోకి అనువదించి తన దేశం తీసుకొనిపోయాడు.

మన భారతదేశంలో ఎన్నో భాషలు ఉన్నాయి. ఎన్ని భాషలు ఉన్నా మన తెలుగు భాష విశిష్టతను కీర్తించినవారే. మన తెలుగు భాష 'అజంత భాష'. ఇలా అచ్చుతో పదం ముగియటం తెలుగు భాషలో తప్ప ఏ భాషలో కనిపించదు. అది మన భాషకు అందాన్ని చేకూరుస్తుంది.

తెలుగు పద్యాలు,గేయాలు,సామెతలు, పొడుపుకథలు మొదలైనవన్నీ మన తెలుగు భాష గొప్పతనాన్ని,తియ్యదనాన్ని తెలియజేస్తాయి.అందుకే విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు మన భాషను 'దేశభాషలందు తెలుగులెస్స' అని పొగిడారు.

1.మనము ఎప్పుడు తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటాము?

2. ఆంగ్లేయులు మనభాషను ఏమని కీర్తించారు?

3. 'అజంత భాష' అంటే ఏమిటి?

4. మన తెలుగు భాష గొప్పతనాన్ని ,తియ్యదనాన్ని ఏవితెలియజేస్తాయి?

5. శ్రీకృష్ణదేవరాయలు మన భాషను ఏమని పొగిడారు?

6.వేమన పద్యాలను ఎవరు తమ దేశం తీసుకు పోయారు?

Good Luck

☺☺☺☺☺



www.StudentBounty.com
Homework Help & Pastpapers